క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన



శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

రాజాపేట : మండల కేంద్రంలోని శివాలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి వైరాగ్యం చంద్రశేఖర్, నిర్వాహకులు పులిగిల్ల నర్సింహులు, నంగునూరి ప్రభాకర్, కృష్ణమూర్తి, బెజుగం సంతోష్, బెజుగం నాగభూషణం, పిక్క నర్సింగరావు, నెమిల కేదారి, భక్తులు మార్త జగదీశ్వర్, కిషన్‌సింగ్, బెజుగం శ్రీను, నంగునూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



కూరెళ్లలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

ఆత్మకూరు(ఎం) : కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని రాఘవాపురం, కూరెళ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. కేంద్రాలు ప్రారంభించి 15రోజులు అవుతున్నా నేటికి ధాన్యం తూకం వేయడం లేదన్నారు. ధాన్యం కొనుగోలు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు టి.యాదయ్య, బాషబోయిన బుగ్గయ్య, బాషబోయిన రాములు, బండ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధిగా శ్రీను



సంస్థాన్ నారాయణపురం : మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన ఎలిజాల శ్రీనును బీజేవైఎం అధికార ప్రతినిధిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కపిల్ గురువారం ఉత్వరులు జారీ చేశారు.

రాగిజావ పంపిణీ కేంద్రం ప్రారంభం

బీబీనగర్ : మండల కేంద్రంలోని బైపాస్‌రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక బాంబినో వర్మిసెల్లి పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రాగిజావ పంపిణీ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు గోలి పింగళ్‌రెడ్డి, పోట్టోళ్ల శ్యామ్‌గౌడ్, మల్లగారి శ్రీను, పరిశ్రమ పీఆర్ఓ రఫీ, నాయకులు బస్వయ్య, వెంకటేశ్, దస్తగిరి, అస్గర్‌ఆలీ పాల్గొన్నారు.

ఏఐకేఎస్ ఆవిర్భావ వేడుకలు



రైతు సంఘం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి తదితరులు

రామన్నపేట : భారత రైతాంగ ఉద్యమంలో ఏఐకేఎస్ (అఖిల భారత కిసాన్ సభ) ముఖ్య భూమిక పోషించిందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏఐకేఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆ సంఘం జెండాను ఎగురవేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షుడు గన్నెబోయిన విజయభాస్కర్, మామిడి వెంకట్‌రెడ్డి, నరేందర్, నగేష్, కందుల హనుమంతు, రవీందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీరామనవమి వేడుకలకు తలంబ్రాల తయారీ



తలంబ్రాల తయారీలో పాల్గొన్న మహిళలు

చౌటుప్పల్ : పట్టణంలో ఈనెల 17న నిర్వహించనున్న శ్రీసీతారాముల కల్యాణం కోసం మహిళలు తలంబ్రాలను తయారు చేసే కార్యక్రమాన్ని గురువారం స్థానిక దేవాలయంలో ప్రారంభించారు. కొత్తగా పంట కోసిన వడ్లను తీసుకొచ్చి దంచి తలంబ్రాలు తయారు చేశారు. కల్యాణం రోజునాటికి పూర్తిగా అక్షింతలను తయారు చేస్తామని మహిళలు తెలిపారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వెన్‌రెడ్డి సంధ్య, కామిశెట్టి శైలజ, ఉజ్జిని మంజుల, పోలోజు శ్రీలత, చింతల కరుణ, బొబ్బిళ్ల సంధ్య, ఉప్పల కుసుమ, సూరోజు శోభారాణి, బొబ్బిళ్ల సుజాత, దాడి పద్మ, సునీత, సంధ్య, సంగీత, రమాదేవి, వాణి, లక్ష్మమ్మ, శ్రావణి, ఝాన్సీ, కీర్తన, రాజశ్రీ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ముస్లింలు గురువారం పవిత్ర రంజాన్ పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వారికి ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. పలు చోట్ల పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

\- సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్ : ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



యాదగిరిగుట్ట : యాదగిరిపల్లిలో శుభాకాంక్షలు చెబుతున్న విప్ ఐలయ్య



చౌటుప్పల్‌లో ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు



మోటకొండూర్‌లో..



ఆలేరురూరల్ : ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న బీర్ల ఐలయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : నమాజ్‌లో పాల్గొన్న ముస్లింలు



భువనగిరిటౌన్ : ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే కుంభం, కాంగ్రెస్ ఎంపీ అభ్యరి కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్



ఆత్మకూరు(ఎం)లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రాజాపేట : పాముకుంటలో నమాజ్ చేస్తున్న ముస్లింలు



బీబీనగర్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



చౌటుప్పల్‌లోని ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు



సంస్థాన్ నారాయణపురం : జనగాంలో..



మోత్కూరులో ఈద్గా వద్ద ప్రార్థనలు



రామన్నపేట : ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



రామన్నపేటలో ఎమ్మెల్యే వీరేశం, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి



తుర్కపల్లిలో రంజాన్ వేడుకలు



బొమ్మలరామారం : మర్యాలలో..

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

మోత్కూరు : వేసవిలో రద్దీ ప్రాంతాల వద్ద స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, డిఫెన్స్ వినియోగదారుల సంఘం అధ్యక్షుడు గుమ్మడెల్లి పరశురాములు, కార్యదర్శి అన్నందాసు మత్స్యగిరి, పరశురాములు, మత్స్యగిరి, సారయ్య, రాజు, రామకృష్ణ, సుదర్శన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ నాయకులు గుండగోని రామచందర్, అవిశెట్టి అవిలుమల్లు, కారుపోతుల వెంకన్న, జయశ్రీ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

ప్రజలు సీపీఎంను ఆదరించాలి

భువనగిరిరూరల్ : భువనగిరి పార్లమెంట్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలు సీపీఎంను ఆదరించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని అనాజిపురం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పగిళ్ల ఆశయ్య, కొండమడుగు నర్సింహ, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, గునుగుంట్ల శ్రీనివాస్ గౌడ్, అబ్దుల్లాపురం వెంకటేశ్, బొల్లెపల్లి స్వామి పాల్గొన్నారు.

జహంగీర్‌ను ఎంపీగా గెలిపించాలి

వలిగొండ : పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి జహంగీర్‌ను భువనగిరి ఎంపీగా గెలిపించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో తుర్కపల్లి సురేందర్, ఏలే కృష్ణ, కందడి సత్తిరెడ్డి, కొండమడుగు నర్సింహ, నారి ఐలయ్య, పైళ్ల ఆశయ్య, సిర్పంగి స్వామి, మద్దెల రాజయ్య, చేరిక శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం పాల్గొన్నారు.



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

ఎన్నికల్లో అవకాశవాదులను ఓడించాలి

సంస్థాన్ నారాయణపురం : అవకాశవాద రాజకీయాలు చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థులను ఎన్నికల్లో ఓడించాలని భువనగిరి సీపీఎం పార్లమెంట్ అభ్యర్థి, పార్టీ జిల్లా కార్యదర్శి జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సాగునీరు, అటవీ భూముల సమస్యల పరిష్కారం కావలంటే సీపీఎంను గెలిపించాలన్నారు. ప్రజా సమస్యలపై చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకనవుతానన్నారు. సమావేశంలో నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, దోనూరి నర్సిరెడ్డి, దోడ యాదరెడ్డి, శ్రీనివాసాచారి, సుర్కంటి శ్రీనివాస్‌రెడ్డి, పిట్ట రాములు, నర్సింహ తదితరులున్నారు.

కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా రాంచంద్రం

తుర్కపల్లి : మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన పాముల రాంచంద్రంను కిసాన్ మోర్చ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమిస్తూ గురువారం జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్‌రెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పెంటయ్య ఉత్తర్వులు జారీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మంచినీటి సమస్యపై హెల్ప్‌లైన్ ఏర్పాటు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తాగు నీటి సమస్యల సరఫరాలో సమస్యల పరిష్కారంలో హెల్ప్‌లైన్ నంబర్ 8886883666కు ఫోన్ చేయాలని తెలిపారు. పట్టణ ప్రజలు నీటిని వృథా చేయకుండా వాడుకోవాలని ఆయన సూచించారు.

మహిళలు అప్రమత్తంగా ఉండాలి

బీబీనగర్ : గ్రామాల్లో జరుగుతున్న దొంగతనాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రమేష్ కోరారు. జిల్లాలో ఇటీవల జరుగుతున్న చైన్ స్నాచింగ్‌ల దృష్ట్యా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గురువారం మండలంలో ని గొల్లగూడెం, ముగ్దుంపల్లి గ్రామాల్లో ఎస్ఐ రమేష్ మహిళలకు అవగాహన కల్పించారు.

జ్యోతిరావ్ ఫూలే ప్రపంచానికే ఆదర్శం

• ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : ప్రపంచానికే మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆదర్శంగా నిలిచారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు చదువు నేర్పిన గురువు జ్యోతిరావ్ మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పైళ్ల సోమిరెడ్డి, వంగాల సత్యనారాయణ, గుండగోని రామచంద్రు, సత్యనారాయణచౌదరి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, పద్మ, ప్రమీల, జయశ్రీ పాల్గొన్నారు. మున్సిపల్ కేంద్రంతో పాటు గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని గురువారం బీసీ సంఘాలు, దళిత సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు గడ్డం నర్సింహ, దళిత సంఘాల నాయకులు ఎర్రబెల్లి నర్సయ్య, బీజేపీ నాయకులు పోచం సోమయ్య, చేకూరి మల్లేష్, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, నాగార్జున్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమేష్, గజ్జి మల్లేష్, బయ్యని పిచ్చయ్య, మంచె గోవర్ధన్ నివాళులర్పించారు. దాచారంలో మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, లింగయ్య, దత్తప్పగూడెంలో తొంట కృష్ణ, కార్యదర్శి వల్లపు భిక్షం, అంతటి నర్సయ్య, ఎంపీటీసీ లక్ష్మణాచారి పూలమాల వేసి నివాళులర్పించారు.

భువనగిరిటౌన్ : యువతకు జ్యోతిరావ్ పూలే ఆదర్శమని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నరేందర్ మహారాజ్ అన్నారు. గురువారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా స్థానిక జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మహేష్, శ్రీకాంత్, నాయకులు శ్రీకాంత్, వెంకటేష్, సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని గురువారం కాంగ్రెస్, బీఆర్ఎస్, వివిధ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పుట్ట మల్లేషం, వెంకటేష్, బాలస్వామి, జల్లి నర్సింహులు, రామన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : పట్టణంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ఆయా పార్టీలు, బీసీ సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న అమర వీరుల స్థూపం వద్ద పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నాయకులు కాధూరి అచ్చయ్య, శ్రీనివాస్, ప్రవీణ్, పర్వతాలు, వెంకటరత్న చారి, కొమురయ్య, ప్రసాద్, సాంబేష్, జ్యోతి, నర్సింహ తదితరులున్నారు.



మోత్కూరు : పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని రామాజీపేట గ్రామంలో మొగిలిపాక భాస్కర్ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొగిలిపాక తిరుమల, రమేష్, రామచంద్ర, మొగిలిపాక నర్సింహులు, శంకర్, సిద్దులు, యాదగిరి, చంద్రమౌళి, అంజయ్య ఉన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో జ్యోతిరావుపూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యర్రబోతు శ్రీనివాస్‌రావు, సుర్వి జంగయ్యగౌడ్, పరంకుశం పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బాబు మహాజన్, నాగరాజు, యాదగిరి, అబ్బులు, అరవింద్, ఇమ్మానియత్, సతీష్, పరుశరాములు పాల్గొన్నారు.

మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే

రాజాపేట : మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇంజ మహేష్, ఎర్రగోకుల నాగార్జున, రాంగాళ్ల శ్రీను, సకినాల శ్రీను, చంద్రం, స్వామి, కోయ బాలరాజు, బొడ్డు ఉపేందర్, కిరణ్, శ్రీహరి, భిక్షపతి, సంతోష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపల్ కేంద్రంలో గురువారం బహుజన ప్రజాశక్తి ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు భారత భూషణ్ జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్, నోముల గణేశ్, కొయ్యడ నర్సింహ, సార బాలయ్య, చింతకింది రమేశ్, మూశం మధు, చేరాల లింగయ్య, రాజు, ప్రేమ్‌లాల్, సుశీల, లాలయ్య, జగన్, దానయ్య పాల్గొన్నారు. అలాగే సీపీఎం కార్యాలయంలో కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, లక్ష్మయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశంగౌడ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నల్ల చంద్రస్వామి, నాయకులు ఎలగందుల శ్రీనువాస్, తవిటి రాములు పాల్గొన్నారు.



ఆత్మకూరు (ఎం) : జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే సునీత

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

రామన్నపేట : సమానత్వం, మహిళా సాధికారిత కోసం పాటుపడిన మహాత్మా జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సామాజిక కార్యకర్తలు వేముల సైదులు, నోముల యాదగిరి కోరారు. గురువారం పూలే జయంతి సందర్భంగా మండలంలోని కక్కిరేణి, నీర్నెముల గ్రామాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఈదులకంటి శివకుమార్, పిట్ట మధుసూదన్‌రెడ్డి, పిండి సైదులు, సత్యనారాయణ, దయాకర్, శ్రీశాంత్, పరమేష్, నరసింహ, లింగయ్య, భిక్షం పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంగాల మల్లేష్‌గౌడ్, జివిలికపల్లి వెంకటేష్, భూమండ్ల అశోక్, కాంబోజు నాగరాజు, పాండు, శ్రీకాంత్ ఉన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు గౌడుగు చంద్రమౌళి, రాజన్, నర్సింహ, వెంకటేష్, భారతమ్మ, మురళి, హర్యానాయక్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంతో పాటు మండలంలోని అల్లందేవిచెర్వు తదితర గ్రామాల్లో గురువారం బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో వీరమళ్ల కార్తీక్, సుర్వి యాదయ్య, ఉప్పల లింగస్వామి, మందుగుల బాలకృష్ణ, నర్రి పావని, శివాజీ, లక్ష్మణ్, రామకృష్ణ, సత్తమ్మ, నర్సింహ ఉన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని బీసీ సంఘం ఆధ్వర్యంలో, ఉద్యమకారులు ఫోరం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకుడు దుబ్బ దానయ్య, పల్లేర్ల రాంచంద్రు, రాపోలు పవన్‌కుమార్, నానచర్ల రమేష్, కందుల అంజయ్య, సతీష్, శంకర్, లింగస్వామి, భిక్షపతి, రాము పాల్గొన్నారు.

ట్యాంకర్లతో ఇంటింటికి నీటి సరఫరా



గాంధీనగర్‌తండాలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని గాంధీనగర్ తండాలో మూడు రోజులుగా నీటి సరఫరా నిలిచింది. దీంతో తండావాసులు గ్రామపంచాయతీ అధికారులకు తమ సమస్యను విన్నవించడంతో అధికారులు స్పందించి ట్యాంకర్లతో ఇంటింటికి నీటిని సరఫరా చేశారు.

వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం గొప్పవిషయం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

బీబీనగర్ : వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప విషయమని బీజేపీ నేత, భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మండలంలోని గూడూరు టోల్‌ప్లాజా వద్ద రహదారికి ఇరువైపులా బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలోను ఉండాలన్నారు. ప్రయాణికులు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు దాసరి మల్లేశం, జగన్మోహన్‌రెడ్డి, గూడూరు నరోత్తమరెడ్డి, అంజటి తరుణ్‌రెడ్డి, సురకంటి జంగారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : పట్టణంలో నివాసం ఉండే వలిగొండ మండలం సంగెం గ్రామానికి చెందిన బొడ్డు నరసింహ ఇటీవల మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబానికి పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ గురువారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.